# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :51 ఆదివారం 16-11-2025 పేజీలు:4 వెల:2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## రైల్వే ప్రయాణికులకు శుభవార్త

## 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఆ స్టేషన్లో హాల్టింగ్ సౌకర్యం..



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి, దక్షిణ మధ్య రైల్వే ( స్ సి ర్ ) కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-లింగంపల్లి మార్గంలో నడిచే 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్‌సిటీ స్టేషన్‌లో ప్రత్యేక హాల్టింగ్ (ఆగే ఏర్పాటు) కల్పించింది. ఈ సదుపాయం జనవరి 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ముఖ్యంగా ఐటీ కారిడార్ ప్రాంతంలో నివసించే ప్రయాణికులు ప్రధాన స్టేషన్ల వరకు వెళ్లాల్సిన భారం తగ్గుతుంది. ఈ తాత్కాలిక ఏర్పాటు సంక్రాంతి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని.. హైదరాబాద్ నగర ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే ( స్ సి ర్ )ఒక ముఖ్యమైన, ఊరటనిచ్చే సదుపాయాన్ని కల్పించింది. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు, సైబరాబాద్ ప్రాంతంలో నివసించే వారికి ఉపయోగపడేలా.. సికింద్రాబాద్-లింగంపల్లి మార్గంలో నడిచే 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్‌సిటీ స్టేషన్‌లో ప్రత్యేకంగా ఆగే ఏర్పాటు (హాల్టింగ్) చేసింది. ఈ ప్రత్యేక సదుపాయం జనవరి 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ( సి ప్ ర్ ఓ ) శ్రీధర్ తెలిపారు. సాధారణంగా.. దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు సికింద్రాబాద్, కాచిగూడ, లేదా నాంపల్లి (హైదరాబాద్ డెక్కన్) వంటి ప్రధాన స్టేషన్ల నుంచి బయలుదేరుతాయి. అయితే.. జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రయాణికులు రైలు ఎక్కడానికి చాలా దూరం ప్రయాణించి, ప్రధాన స్టేషన్లకు చేరుకోవాల్సి వచ్చేది. సంక్రాంతి సమయంలో ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ ఐటీ కారిడార్ ప్రాంతంలో ఉన్న హైటెక్ సిటీ స్టేషన్‌లో ప్రత్యేక హాల్టింగ్ ఇవ్వడం ద్వారా.. సైబరాబాద్ ప్రాంత ప్రజలకు, ఐటీ ఉద్యోగులకు ప్రధాన స్టేషన్ల వరకు వెళ్లే ప్రయాణ సమయం, ఖర్చు తగ్గుతాయి. ప్రధాన స్టేషన్లలో అనవసరమైన రద్దీని తగ్గించడంలో ఈ నిర్ణయం సహాయపడుతుంది. రైల్వే అధికారులకు ఈ స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వడం ద్వారా సంక్రాంతి రద్దీని మరింత సమర్థవంతంగా నిర్వహించడం సులభమవుతుంది. ఈ 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు, జనవరి 7 నుంచి 20వ తేదీ మధ్య తమ బోర్డింగ్ స్టేషన్‌ను హైటెక్ సిటీగా ఎంచుకునే అవకాశం ఉంది. ఈ ప్రత్యేక హాల్టింగ్ కేవలం రెండు వారాల తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. ప్రయాణికులు రైలు బయలుదేరే సమయాన్ని ముందుగానే సరిచూసుకోవాలని అధికారులు సూచించారు. రైల్వే శాఖ ఇలాంటి తాత్కాలిక ఏర్పాట్లు చేయడం ద్వారా పండుగల సమయంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందించడానికి కృషి చేస్తోంది.

## రైతన్న పొట్ట కొట్టడానికి చేతులు ఎలా వస్తున్నాయిరా..!



రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల మండలంలో రైతులు నిల్వ ఉంచిన పత్తిని దొంగలు అపహరించుకుపోతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఈ చోరీలలో.. ఒకే రైతు పొలం నుండి ఏకంగా ఎనిమిది క్వింటాళ్ల పత్తి మాయ-ఎమైంది. ఈ ఘటనలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్థానిక పోలీస్ స్టేష-న్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ.. దర్యాప్తులో వేగం లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కాపాడి, రైతులకు న్యాయం చేయాలని మండల రైతాంగం పోలీసు ఉన్నతాధికారులను కోర-ుతున్నారు. రైతు అంటే కేవలం పంట పండించేవాడు కాదు.. భూమిని నమ్ముకొని, ఆరుగాలం ప్రకృతితో పోరాడే సాహసికుడు. విత్తనం నాటిన రోజు మొదలు, ఆకాశం వైపు చూసే ప్రతి చూపులోనూ ఆశ, ఆందోళన కలగలిసి ఉంటాయి. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ, పురుగు పట్టకుండా రాత్రింబవళ్ళు కంటికి రెప్పలా పంటను కాపాడుకుంటాడు. తన చెమట చుక్కలతో నేలను తడిపి, ఆ కష్టాన్ని పంటగా చూసుకుంటాడు. పత్తి పంట పండించడంలోనూ రైతు పడే శ్రమ అంతా ఇంతా కాదు. తెల్లబడిన పత్తిని చేతులతో ఏరి, బస్తాల కొద్దీ కుప్పలు పోసి.. దాన్ని మార్కెట్‌కు చేర్చేవరకు ఎన్నో ఆటంకాలు. ఆరు నెలల కృషి తర్వాత ఇంటికి తీసుకెళ్లాల్సిన ఆ పంటనే అపహరణకు గురైతే ఆ రైతు గుండె ఎంత తల్లడిల్లుతుందో ఊహించగలం. రైతుల కష్టాన్ని దోచుకునే దొంగల అరాచకాలు రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండల కేంద్రంలో వెలుగు చూశాయి. రైతులు తమ పొలాల్లో నిల్వ ఉంచిన పత్తిని రాత్రికి రాత్రే దొంగలు అపహరించుకుపోతున్నారు. జజ

## నన్నే ప్రశ్నిస్తావా..

ఇల్లందు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఉమాశంకర్‌పై ఉపాధ్యాయుడు శంకర్ దాడి చేయడం విద్యా వ్యవస్థలో కలకలం రేపింది. రిజిస్టర్‌లో మధ్యాహ్నం సంతకం ముందుగా చేయడాన్ని ఎంఈఓ ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన ఉపాధ్యాయుడు శంకర్, విచక్షణ కోల్పోయి కర్రతో విద్యాధికారిపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఎంఈఓ చేతికి గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఎంఈఓ ఉమాశంకర్ పోలీసులకు.. జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయడంతో, ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పర్యవేక్షణ అనేది చాలా ముఖ్యం. ఇవి రెండు లేకపోతే.. విద్యార్థుల భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారుంది. అయితే ఈ రెండు ఎంత ముఖ్యమో తెలియజేసే ఒక కలవరపరిచే సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలో జరిగింది. మండల విద్యాధికారి గా వ్యవహరించే వ్యక్తి.. ఆ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ అధికారం కలిగి ఉంటారు. పాఠశాలల నిర్వహణ, బోధనా నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు, ప్రభుత్వం నిర్దేశించిన విద్యా ప్రమాణాల అమలు వంటి కీలక బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా..



## కల్వకుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన...



**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:- కల్వకర్తి పట్టణంలో మోడల్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న రైతు వేదిక దగ్గర మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపో వద్దన్నారు. ప్రభుత్వం రైతులకు అనుకూలంగా కేంద్రాలలో మద్దతు ధరతో పాటు గోనెసంచులను అందుబాటులో ఉంచిందన్నారు. వీటితోపాటు సన్నాలకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఠాగూర్ బాలాజీ సింగ్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్లు రమా కాంత్ రెడ్డి, మసూద్, నాయకులు సంతు యాదవ్, దున్న సురేష్, దున్న భాస్కర్, మహిళా సంఘం సభ్యులు, రెహానా బేగం, జ్యోతి, సుగుణ, సుమతి, మంజు భార్గవి, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న..



**ఎనుముల కృష్ణ రెడ్డి**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కర్తాల్: - శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణ రెడ్డి మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ తిరుపతి , సింగర్ అసుర , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తాండ్ర మహిళ సంఘం ఆధ్వర్యం లో వరి కొంగలు కేంద్రాన్ని ప్రారంభించిన...





**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి: - శనివారం కల్వకుర్తి పట్టణంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా రైతులకు ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇలాంటి ఇబ్బంది లేకుండా రైతులు నేరుగా వచ్చి ఈ కేంద్రాన్ని వినియోగించుకొని గిట్టుబాటు ధర ప్రకారమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్.కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్. మార్కెట్ వైస్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి. రేష్మా బేగం. రాజేశ్వరి. పూర్ణిమ .సరస్వతి. భువనేశ్వరి .అనిత. అశ్రత్. మసూద్ . ఎజాజ్ .తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 50 ఏళ్లైనా అధికారంలోకి రాదు..

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ భారతీయ జనతా పార్టీపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ మరో 50 ఏళ్ల దాకా అధికారంలోకి రాదు అని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై రాజాసింగ్ ఓ వీడియో విడుదల చేశారు. బీజేపీ నేతలు మొండితనంతో ముందుకు పోతున్నారు. ఎవరి మాట వినడం లేదు. బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఇంకో 50 ఏళ్ల తర్వాత కూడా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కనిపించడంలేదు. ఏ విధంగా గెలవాలి. ఓటరును ఏ విధంగా మన వైపు మళ్లించుకోవాలనే విషయాలను నేర్చుకోండి. ఏదైనా విషయం చెప్తే ఆలోచించండి. తెలంగాణలో బీజేపీ చనిపోతుంది, కిషన్ రెడ్డి గారు దయచేసి కాపాడండి అని ఎమ్మెల్యే రాజాసింగ్ వేడుకున్నారు.

# 19 ఏళ్లు నిండిన వారికి చక్కని అవకాశం..



తెలంగాణలోని నిరుద్యోగుల కొరకు కరీంనగర్ జిల్లాలో కళ్యాణ్ జ్యువెలర్స్ సంస్థ ఉద్యోగ మేళా నిర్వహిస్తోంది. మొత్తం 60 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. డిగ్రీ పూర్తి చేసి, 19 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న యువత అర్హులు. ఎంపికైన వారికి ప్రారంభంలో నెలకు 20,000 రూపాయల వరకు వేతనం అందుతుంది. ఈ కార్యక్రమం 18-11-2025 (మంగళవారం) రోజున కరీంనగర్‌లోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద గల కళ్యాణ్ జ్యువెలరీ షోరూంలో ఉదయం 11 గంటలకు జరుగుతుంది. తెలంగాణలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఒక శుభవార్త. ప్రముఖ ఆభరణాల తయారీ, విక్రయ సంస్థ అయిన కళ్యాణ్ జ్యువెలర్స్ ఇండియా లిమిటెడ్లో ఉద్యోగాలు కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక జాబ్ మేళాను నిర్వహించనున్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులు ఇటువంటి అద్భుతమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి అధికారులు కోరుతున్నారు. ఈ జాబ్ మేళా ద్వారా కళ్యాణ్ జ్యువెలర్స్ సంస్థలో మొత్తం 60 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇది కేవలం అమ్మకాలు లేదా కస్టమర్ సర్వీస్ విభాగాలకే కాకుండా.. నిర్వహణ, లాజిస్టిక్స్ వంటి ఇతర విభాగాలకూ అవకాశం కల్పిస్తుంది. మొత్తం భర్తీ చేయనున్న ఈ 60 ఖాళీల్లో... సేల్స్, కస్టమర్ రిలేషన్స్, ఇతర సహాయక విభాగాల్లో పని చేయాల్సి ఉంటుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థుల వయస్సు 19 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలని పేర్కొన్నారు. అంతే కాకుండా.. దరఖాస్తు చేసే అభ్యర్థి యొక్క అర్హతను ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పురుషులు, స్త్రీలు ఇద్దరూ ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఈ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు ప్రారంభంలో నెలకు రూ. 20,000 నుంచి మొదలవుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు, పనితీరు ఆధారంగా ప్రోత్సాహకాలు, ఇతర అలవెన్సులు కూడా అందుతాయి. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు. నవంబర్ 18వ తేదీన ఉదయం 11:00 గంటలకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. కళ్యాణ్ జ్యువెలరీ షో రూమ్, ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఈ జాబ్ మేళా ఉంటుందన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ దుస్తులు ధరించి రావాల్సి ఉంటుంది. నిరుద్యోగ యువతరం ఈ సువర్ణావకాశాన్ని అస్సలు వదులుకోవద్దని.. అర్హతలు ఉంటే ఆలస్యం చేయకుండా ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఉపాధి అధికారులు చెప్పారు.

# రైలులో బైక్ ఎలా పార్సిల్ చేయాలో తెలుసా..




రైలులో బైక్‌ను పార్సిల్ చేయడానికి ముందు ట్యాంక్‌లో పెట్రోల్ పూర్తిగా తీసివేయాలి. వాహనం ఆర్సీ, బీమా పత్రాలు, ఆధార్ జిరాక్సులతో కనీసం 24 గంటల ముందు స్టేషన్ పార్సిల్ కార్యాలయాన్ని సంప్రదించాలి. అక్కడ దరఖాస్తు ఫారం నింపి, బరువు, దూరం ఆధారంగా చార్జీలు చెల్లించాలి. రైల్వే ఇచ్చే రసీదు అత్యంత కీలకం. గమ్యస్థానంలో అదే రసీదు చూపి బైక్‌ను కలెక్ట్ చేసుకోవచ్చు. నష్టపరిహారం కోసం పార్సిల్ బీమా తీసుకోవడం మంచిది. రైలులో బైక్‌ను రవాణా చేయడానికి ప్రధానంగా రెండు మార్గాలు ఉన్నాయి. లగేజ్ అండ్ పార్సిల్. లగేజ్ అంటే మీరు ప్రయాణిస్తున్న అదే రైలులో బైక్‌ను పంపడం. పార్సిల్ అంటే మీ ప్రయాణంతో సంబంధం లేకుండా.. ఖాళీ ఉన్న ఏదైనా రైలులో బైక్‌ను పంపడం . మీ బైక్ ను ట్రైన్ లో పార్సిల్ చేయాలని అనుకుంటే.. ముందుగా.. బైక్‌ను సిద్ధం చేయాలి. అంటే.. రైలులో పార్సిల్ చేసే ముందు.. బైక్ ట్యాంక్‌లో పెట్రోల్ పూర్తిగా ఖాళీ చేయాలి. ఇది రైల్వే నిబంధన. ట్యాంక్‌లో ఇంధనం ఉంటే పార్సిల్‌ను తిరస్కరిస్తారు. రవాణా సమయంలో నష్టం జరగకుండా.. బైక్‌ను పటిష్టంగా ప్యాక్ చేయించాలి. ముఖ్యంగా హ్యాండిల్, హెడ్‌లైట్, అద్దాలు వంటి సున్నితమైన భాగాలను బబుల్ ర్యాప్, మందపాటి బట్టలు లేదా గోనె సంచులతో చుట్టాలి. అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలి. పార్సిల్ కార్యాలయంలో బైక్‌ను అప్పగించే ముందు వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ అసలు కాపీ, దాని జిరాక్స్.. వాహనం బీమా పత్రం జిరాక్స్, ఆధార్ కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్స్ (ఐడీ ప్రూఫ్) జిరాక్స్ లను సిద్ధం చేసుకోవాలి. అసలు పత్రాలను రైల్వే అధికారికి చూపించి.. జిరాక్సులను జత చేయాల్సి ఉంటుంది. రైలు బయలుదేరే సమయానికి కనీసం 24 గంటల ముందు స్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయానికి చేరుకోవాలి. పార్సిల్ అప్లికేషన్ ఫారం (దరఖాస్తు పత్రం)ను పూర్తి చేసి.. బైక్‌కు సంబంధించిన వివరాలు, గమ్యస్థానాన్ని స్పష్టంగా నమోదు చేయాలి. పార్సిల్ కార్యాలయ సిబ్బంది పెట్రోల్ ట్యాంక్ ఖాళీగా ఉందో లేదో తనిఖీ చేస్తారు. బైక్ బరువు , ప్రయాణించాల్సిన దూరం ఆధారంగా చార్జీలు నిర్ణయించబడతాయి. ఈ చార్జీలు చెల్లించిన తర్వాత.. రైల్వే అధికారులు మీకు ఒక రసీదు (ఎండార్స్‌మెంట్) ఇస్తారు. దీనిని చాలా జాగ్రత్తగా భద్రపరచుకోవాలి. మీ బైక్‌కు ఏదైనా నష్టం జరిగితే నష్టపరిహారం పొందడానికి.. బుకింగ్ సమయంలో పార్సిల్ భీమా (ఇన్సూరెన్స్) తీసుకోవడం చాలా మంచిది. దీనికి స్వల్పంగా అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. బైక్ విలువను డిక్లేర్ చేయడం ద్వారా పూర్తి భద్రత లభిస్తుంది. బైక్ గమ్యస్థానం చేరుకున్న తర్వాత.. మీరు ఆ స్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. మీ వద్ద ఉన్న రసీదు అసలు పత్రాన్ని అక్కడ చూపించి బైక్‌ను కలెక్ట్ చేసుకోవచ్చు. బైక్ స్టేషన్‌కు చేరిన తర్వాత.. వెంటనే తీసుకుంటే ఆలస్యం రుసుము లేకుండా ఉంటుంది. ఆలస్యమైతే అదనపు రుసుము చెల్లించాల్సి వస్తుంది. రైల్వే పార్సిల్ విధానం చాలా సింపుల్ కానీ.. సరైన పత్రాలు, ప్యాకింగ్‌తో వెళితే ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది.

# రైతులకు బంగారు గని అంటే ఈ పంటే..



తెలంగాణలో.. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల రైతులు బ్రోకలీ సాగు ద్వారా అధిక లాభాలు పొందుతున్నారు. చలికాలం ఈ పంటకు అనుకూలం. మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉండటంతో.. ఎకరానికి 1.5 లక్షల నుండి 2.5 లక్షల వరకు నికర లాభం వస్తోంది. కేంద్ర ప్రభుత్వ, వంటి పథకాల కింద రైతులు రాయితీలు పొందవచ్చు. మంచి మార్కెట్ ధరలు, సరైన సాగు పద్ధతులతో రైతులు ఆర్థికంగా బలపడడానికి ఇది మంచి అవకాశం. తెలంగాణలోని రైతులకు సాంప్రదాయ పంటలతో పాటు అదనపు ఆదాయాన్ని అందించే అవకాశం బ్రోకలీ సాగు కల్పిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ వంటి పెద్ద నగరాల మార్కెట్లకు దగ్గరగా ఉన్న రైతులు ఈ విదేశీ కూరగాయ సాగును విజయవంతంగా చేపడుతున్నారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న ఆరోగ్య స్పృహ, అంతర్జాతీయ ఆహారాల వినియోగం కారణంగా, బ్రోకలీకి డిమాండ్ భారీగా పెరిగింది. ఈ కారణంగా రిటైల్ మార్కెట్‌లో దీని ధర కిలోకు రూ. 300 నుంచి రూ. 400 వరకు పలుకుతోంది. బ్రోకలీ సాగుకు చల్లని వాతావరణం అనుకూలం. తెలంగాణలో వేసవి చివర నుంచి చలికాలం (అక్టోబర్-ఫిబ్రవరి) వరకు దీనిని విజయవంతంగా పండించవచ్చు. ఈ పంటకు 15 నుంచి 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అత్యంత అనుకూలంగా ఉంటుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఉండే చల్లదనం మొక్క పెరుగుదలకు, నాణ్యమైన దిగుబడికి దోహదపడుతుంది. రాష్ట్రంలోని హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలు ఈ సాగుకు అనుకూలంగా ఉంటాయని వ్యవసాయం నిపుణులు చెబుతున్నారు. బ్రోకలీకి మార్కెట్‌లో అధిక ధర పలకడంతో.. రైతులు ఇతర కూరగాయల కంటే దీనిపై దృష్టి సారిస్తున్నారు. హెూల్‌సేల్ మార్కెట్‌లో కిలోకు రూ. 60 నుంచి రూ. 80 వరకు ధర లభిస్తున్నా, మధ్యవర్తులు లేకుండా నేరుగా హైదరాబాద్‌లోని సూపర్ మార్కెట్‌లు లేదా ప్రముఖ రెస్టారెంట్లకు అమ్మడం ద్వారా మరింత లాభం పొందవచ్చు. నికర లాభం ఎకరానికి రూ. 1.5 లక్షల నుంచి రూ. 2.5 లక్షల వరకు ఆశించవచ్చు. బ్రోకలీ సాగుకు మంచి నీటి పారుదల ఉన్న సారవంతమైన నేల అవసరం. భూమిని దున్ని, ఎకరాకు 10-15 టన్నుల సేంద్రియ ఎరువులు వేయాలి. రైతులు హైబ్రిడ్ రకాలు (పుసా బ్రోకలీ, గ్రీన్ మ్యాజిక్) విత్తనాలను నర్సరీలో పెంచి, 30-40 రోజుల తర్వాత పొలంలో నాటుతారు. భారతీయ వ్యవసాయ మార్గదర్శకాల ప్రకారం ఎరువులను నిర్ణీత మోతాదులో వాడాలి. ఈ పంట సాగును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద హైబ్రిడ్ విత్తనాల కొనుగోలుకు రాయితీలు అందిస్తోంది. పాలీహౌస్‌లలో సాగు చేసేవారికి కూడా జాతీయ ఉద్యానవన మిషన్ ద్వారా 50-60 శాతం వరకు ఆర్థిక సహాయం లభిస్తుంది. తెలంగాణలోని రైతులు రాష్ట్ర ఉద్యానవన శాఖను సంప్రదించి, శిక్షణ, రాయితీలు పొంది ఈ అధిక లాభదాయకమైన బ్రోకలీ సాగును చేపడితే ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చు.

# ఆ ఇళ్లను హైడ్రా కూల్చదు..



బోడుప్పల్‌లోని సుద్దకుంట చెరువు ప్రాంతంలో 30 ఏళ్లకు పైబడిన పాత ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్ పేరుతో ఇళ్లపై అక్రమంగా మార్కింగ్ చేసిన అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి, వాటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ప్రజల్లో భయం వద్దు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ చర్యతో ఊరట పొందిన స్థానికులు, కమిషనర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన సేవలను ప్రశంసించారు. సుద్దకుంట అభివృద్ధికి కూడా కమిషనర్ సిఫార్సు చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని ఇళ్ల కూల్చివేతలపై నెలకొన్న భయాందోళనలకు హైడ్రా ( హైడ్రా ) కమిషనర్ రంగనాథ్ స్పష్టతనిచ్చారు. బోడుప్పల్ ప్రాంతంలోని సుద్దకుంట చెరువు పరిసరాల్లో ఫుల్ ట్యాంక్ లెవల్ ( ఫ్ ట్ ల ) పరిధిలో ఉన్న ఇళ్ల మార్కింగ్‌పై స్థానికులు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిశీలించిన కమిషనర్.. 30 ఏళ్లకు పైగా ఉన్న పాత భవనాల జోలికి హైడ్రా రాబోదని ప్రజలకు హామీ ఇచ్చారు. 2025 నవంబర్ 15న బోడుప్పల్‌లోని సుద్దకుంట చెరువు ప్రాంతాలను కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ గోడును వెల్లబోసుకున్నారు. హెచ్‌ఎండీఏ , మున్సిపల్ అధికారులు తమ ఇళ్లపై ఫ్ ట్ ల పేరుతో నెంబర్లు, ఇనుప కడ్డీలను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. తాము 30 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదులు విన్న తర్వాత, ఇళ్లపై అక్రమంగా చేసిన ఈ మార్కింగ్‌ను చూసి కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ పాత డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల ఆధారంగానే చెరువు హద్దులు ఉంటాయని స్పష్టం చేశారు. స్థానికులు హైడ్రా గురించి భయపడాల్సిన అవసరం లేదని.. ఎవరైనా హైడ్రా పేరు చెప్పి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా.. ఇళ్లపై వేసిన మార్కింగులను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు హెచ్‌ఎండీఏ అధికారులు వెంటనే రంగంలోకి దిగి మార్కింగులను తొలగించారు. ఈ చర్యతో సుద్దకుంట ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ సమస్యను అర్థం చేసుకుని, తక్షణమే పరిష్కారం చూపినందుకు స్థానికులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు కష్టం కలిగించకుండా.. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న కమిషనర్ సేవలను స్థానిక ప్రజలు ప్రశంసించారు. ఇదే పర్యటనలో కమిషనర్ రంగనాథ్ సుద్దకుంట చెరువు అభివృద్ధికి , ఆ ప్రాంతంలో బాక్స్ డ్రెయిన్ పనులకు కూడా సిఫార్సు చేశారు. ఈ నిర్ణయాలు స్థానికులకు మరింత ఊరటనిచ్చాయి. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరిస్తుందని ఈ సంఘటన నిరూపించింది.

# వేములవాడ భక్తులకు అలర్ట్..



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. యాదాద్రి తరహాలో ఆలయ విస్తరణ, పునరుద్ధరణ పనులు రూ. 76 కోట్లతో వేగవంతం చేశారు. భక్తులకు స్వామివారి దర్శనాన్ని ప్రచార రథం, ఎల్‌ఈడీ తెర ద్వారా కల్పిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భక్తులకు అలర్ట్. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో అభివృద్ధి పనుల కారణంగా ఇవాళ తెల్లవారుజాము నుంచి భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం వేములవాడ ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇందుకోసం ప్రభుత్వం వివిధ దశల్లో మొత్తం రూ. 693.25 కోట్లను కేటాయించింది. ప్రస్తుతం ఆలయ విస్తరణ, పునరుద్ధరణ పనులను మొదటి దశలో రూ. 76 కోట్లతో వేగవంతం చేస్తున్నారు. ఆలయం చుట్టూ పాత నిర్మాణాలను, ముఖ్యంగా దక్షిణ, ఉత్తర భాగాలలో ఉన్న ప్రాకారం, పడమర వైపున ఉన్న నైవేద్యశాల, ఈవో కార్యాలయం, లడ్డు తయారీ కేంద్రం, పాత క్యూ లైన్లను తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా సుమారు 70 స్తంభాలతో కూడిన భారీ ఆలయ మండపం, భక్తుల కోసం కొత్త ధర్మగుండం, అన్నదాన సత్రం, మురుగునీటి పారుదల కోసం డ్రైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పునర్నిర్మాణం చాళుక్యులు, కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించేలా రాబోయే వెయ్యి సంవత్సరాలకు సరిపోయే విధంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఉండాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎస్బీఐ కీలక ప్రకటన..

అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ ) కీలక నిర్ణయం తీసుకుంది. ముకేశ్ సేవల్ని నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇది నవంబర్ 30 తర్వాత అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇక్కడ మొబైల్ నంబర్ లేదా ఇ- మెయిల్ ఐడీ ఉపయోగించి వారి బ్యాంక్ అకౌంట్‌కు డబ్బులు పంపే వీలుంటుంది. ఇకపై ఈ సేవలు బంద్ చేస్తుంది. దీంతో యూపీఐ సహా ఇతర డిజిటల్ పద్ధతులకు మారాలని స్పష్టం చేసింది. దేశంలోనే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో.. ఎస్బీఐ టాప్‌లో ఉంటుందని చెప్పొచ్చు. ఈ బ్యాంకుకు కోట్లల్లో కస్టమర్లు ఉంటారు. నిత్యం వందలు, వేలల్లో జనం ఈ బ్యాంకు బ్రాంచుల్ని సందర్శిస్తుంటారు. ఇక ఇది ఎన్నో రకాల సేవల్ని అందిస్తుంటుంది. బ్యాంకుల్లో డబ్బులు జమ చేయడం, విత్‌డ్రా చేసుకోవడం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లోన్లు, చెక్ బుక్స్, పాస్ బుక్స్, ప్రభుత్వ పథకాలు అందిస్తోంది. ఇంకా.. కాలం మారుతున్న కొద్దీ.. డిజిటల్ రూపంలోనే రోజురోజుకూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే వేర్వేరు యాప్స్ తీసుకొచ్చింది. ఇప్పుడు డిజిటల్ పేమెంట్లకు సంబంధించి.. ఒక రకమైన సేవల్ని నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. అదే ఎస్బీఐ ఎం- క్యాష్ సర్వీస్. నవంబర్ 30 తర్వాత ఇది పనిచేయదని పేర్కొంది. ఇక్కడ ఆన్‌లైన్ ఎస్బీఐ అంటే ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో లైట్ అప్లికేషన్లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి ముకేశ్ (డబ్బులు పంపించడం, క్లెయిమ్ చేయడం) సేవలు నవంబర్ 30 తర్వాత అందుబాటులో ఉండవు. అసలు ఎం క్యాష్ అనేది.. ఎస్బీఐ కస్టమర్లు ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా బెనిఫిషియరీ బ్యాంక్ అకౌంట్‌ను ముందే నమోదు చేయకుండా కూడా.. కేవలం వారి మొబైల్ నంబర్, ఇ- మెయిల్ ఐడీ ఉపయోగించి డబ్బులు పంపొచ్చు, స్వీకరించొచ్చు. ఇది త్వరలో నిలిపివేయబడుతుంది. ఈ క్రమంలోనే ఎం క్యాష్ సేవలు నిలిచిపోనుండగా.. కస్టమర్లు థర్డ్ పార్టీ అకౌంట్లకు నిధులు బదిలీ చేసేందుకు ఇతర సురక్షితమైన, విస్తృతంగా ఉపయోగించేటువంటి డిజిటల్ పద్ధతుల్ని ప్రత్యామ్నాయంగా ఉపయోగించాలని ఎస్బీఐ స్పష్టం చేసింది. ఈ ప్రత్యామ్నాయ మార్గాల్లో యూపీఐ, ర్ టీ జి స్ , ఐ ఎం ప్ స్ , న ఏ ప్ ట్ వంటివి ఉన్నాయి. వీటి గురించి చూద్దాం. ఎం క్యాష్ మాదిరిగానే.. యూపీఐ ద్వారా పంపించేందుకు బెనిఫిషియరీని ముందుగా నమోదు చేయాల్సిన అవసరం లేదు. భీం స్ బి ఐ పే యాప్ లేదా యోనో లేదా యోనో లైట్ ద్వారా మొబైల్ నంబర్ లేదా అకౌంట్ వివరాలతో ఈజీగా డబ్బులు పంపొచ్చు. ఐఎంపీఎస్ ద్వారా అయితే.. 24%ఇ%7 ఎప్పుడైనా బ్యాంకుల మధ్య నగదు బదిలీ జరుగుతుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా ఇక్కడ లబ్ధిదారుడి అకౌంట్ నంబర్, ఐ ప్ స్ సి కోడ్ ద్వారా పంపేందుకు వీలుంటుంది. న ఏ ప్ ట్ విషయానికి వస్తే.. వివిధ బ్యాంక్ అకౌంట్ల మధ్య నగదు బదిలీకి ఇది సురక్షితం. ఇక పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలకు ర్ ట్ జి స్ ఉపయోగించొచ్చు. ఇక్కడ సెటిల్మెంట్ దాదాపుగా రియల్ టైంలోనే జరుగుతుంది.

# మళ్లీ భారీగా తగ్గిన బంగారం ధర..



బంగారం, వెండి కొనుగోలుదారులకు శుభవార్త. శుక్రవారం రోజు అనుకున్నదే జరిగింది. అనుకున్నట్లుగానే శనివారం రోజు బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. బంగారం 22 క్యారెట్లపై రూ. 1800 తగ్గగా వెండి ధర ఒక్కరోజే రూ. 8 వేలు పతనమైంది. దీంతో గరిష్ట స్థాయిల నుంచి మళ్లీ రేట్లు దిగొస్తున్నాయని చెప్పొచ్చు. అమెరికా ప్రభుత్వం నుంచి వచ్చిన కీలక సంకేతాలతో బంగారం ధర మళ్లీ భారీగా తగ్గుతోంది. యూఎస్ షట్‌డౌన్ దాదాపు 43 రోజుల పాటు సాగగా.. దీని ముగింపు నిధుల బిల్లుపై ట్రంప్ సర్కార్ సంతకం చేసింది. దీంతో ఆర్థిక వ్యవస్థ తేరుకుంది. అయితే.. ఇక్కడే మరో సమస్య వచ్చి పడింది. షట్ డౌన్ ఎత్తివేత నేపథ్యంలో.. అమెరికా కీలక ఆర్థిక గణాంకాల్ని విడుదల చేయలేదు. ఇది మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ నుంచి కూడా కీలక సంకేతాలు వచ్చాయి. సాధారణంగా ఆర్థిక గణాంకాల ఆధారంగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను తగ్గించాలా లేదా పెంచాలా లేదా స్థిరంగా ఉంచాలా అనేది నిర్ణయిస్తుంటుంది. వాస్తవానికి ఇటీవల వడ్డీ రేట్లను ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించగా.. ఇప్పుడు డిసెంబరు నెలలో మరోసారి 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించనున్నట్లు చాలా అంచనాలు వచ్చాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తే.. బంగారం ధర మరింత పెరుగుతుంటుంది. అటు డిమాండ్ పెరిగి రేట్లు పెరుగుతుంటాయి. ఇటీవల అదే జరిగింది. కానీ ఇప్పుడు కీలక గణాంకాల విడుదలలో జాప్యంతో.. ఫెడ్ కూడా వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల్ని తగ్గించింది. ఇది ఇప్పట్లో ఉండకపోవచ్చని తెలుస్తోంది. దీంతో మళ్లీ బంగారం ఆకర్షణ కోల్పోయింది. ఇప్పటికే మనం శుక్రవారం రోజు దీని గురించి చెప్పుకున్నాం. ఆ రోజు ఇంటర్నేషనల్ మార్కెట్లో పసిడి ధర భారీ స్థాయిలో పడిపోగా.. దేశీయంగా శనివారం ఉదయం 10 గంటల తర్వాత తగ్గుతాయని అంచనా వేయగా అదే నిజమైంది. ఈ రోజు గోల్డ్, సిల్వర్ రేట్లు భారీగా తగ్గుముఖం పట్టాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు అంతకుముందు ఔన్సుకు 4200 డాలర్లు దాటగా.. చివరికి 4085 డాలర్ల స్థాయిలో స్థిరపడింది. సిల్వర్ రేటు 53 డాలర్ల నుంచి తగ్గి 50.59 డాలర్లకు చేరింది. హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1800 తగ్గడంతో తులం రూ. 1,14,650 కి చేరింది. ముందటి రోజు కూడా రూ. 1450 పడిపోయింది. ఇక 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1960 పడిపోవడంతో 10 గ్రాములకు ఇప్పుడు రూ. 1,25,080 కి చేరింది. ముందటి రోజు ఇది రూ. 1580 పతనమైంది. ఇలా 2 రోజుల్లో బంగారం ధర రూ. 3500 కుపైగా తగ్గింది. ఇక వెండి ధర విషయానికి వస్తే ఇంతకంటే ఎక్కువే పడిపోయింది. ఒక్కరోజులోనే రూ. 8 వేలు తగ్గడంతో కేజీకి హైదరాబాద్ మార్కెట్లో రూ. 1.75 లక్షలకు దిగొచ్చింది. దీనికి ముందు వరుసగా 5 రోజుల్లో రూ. 18,100 పెరిగింది.

# స్టంప్ మైక్‌లో బుమ్రా!

- బుమ్రా బౌలింగ్‌లో బవుమా తొడకి తాకిన బంతి
- ఎల్‌బీడబ్ల్యూకి అప్పీల్ చేసే క్రమంలో డిస్కషన్
- పొట్టోడే కదా అన్నట్లు స్టంప్ మైక్‌లో రికార్డు

భారత్ - దక్షిణాఫ్రికా టెస్టులో బుమ్రా బౌలింగ్‌లో బవుమా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆసక్తికర సంఘటన జరిగింది. ఎల్బీడబ్ల్యూ అప్పీల్ సమయంలో బుమ్రా, పంత్ మధ్య జరిగిన సంభాషణలో 'బౌనా బీ హై' అనే మాట స్టంప్ మైక్‌లో రికార్డ్ అయింది. ఇది బవుమా పొట్టితనంపై వ్యాఖ్యగా కొందరు భావించినా, దక్షిణాఫ్రికా కోచ్ దీనిపై పెద్దగా స్పందించలేదు. బంతి తొడను తాకిందని అనే సమయంలో బుమ్రా పొట్టోడే కదా వికెట్లకు బంతి వెళ్లుంటుంది అన్న సెన్స్‌లో బుమ్రా ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్ - దక్షిణాఫ్రికా ఈడెన్ గార్డెన్స్ టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సన్నవేశం చోటు చేసుకుంది. బుమ్రా బౌలింగ్‌లో బవుమా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో, బంతి ప్యాడ్స్‌కి తగిలింది. బుమ్రా ఎల్‌బీడబ్ల్యూగా అప్పీల్ చేయగా.. అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. రివ్యూ తీసుకునే సమయంలో బుమ్రా చేసిన వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డు అయ్యాయి. కొంచెం వివాదాస్పదమైన ఆ వ్యాఖ్యలపై సౌతాఫ్రికా జట్టు కూడా రియాక్ట్ అయింది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో చివరి బంతికి బుమ్రా బంతిని వికెట్ల వైపు విసిరాడు. అది బవుమా తొడకి తగిలింది. అప్పుడు రిషభ్ పంత్‌తో చర్చ చేస్తున్న బుమ్రా "బౌనా బీ హై" అన్న వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డు అయ్యాయి. బాల్ హైట్ గురించి డిస్కషన్ జరుగుతున్న సమయంలో వికెట్లకు పైగా బంతి వెళ్లుంటుంది, అది తొడకి తగిలింది కదా అని పంత్ అంటుంటే.. పొట్టోడే కదా తొడకి తగిలినా వికెట్లకే బంతి దూసుకెళ్లుంటుంది అన్న సెన్స్‌లో బుమ్రా ఆ వ్యాఖ్యలు చేశాడు. బౌనా అన్న పదాన్ని చాలా చిన్నోడు, పొట్టోడు అని చెప్పే సందర్భంలో సాధారణంగా ఉపయోగిస్తారు. పొట్టోడే కదా బంతి వికెట్లకు తాకే ఉంటుంది అని బుమ్రా అన్నాడు. అయితే, ఇది బవుమా పొట్టితనంపై చేసిన వ్యాఖ్యగా సోషల్ మీడియాలో కొందరు భావిస్తున్నాడు. దాంతో ఆ వీడియోలు, పోస్టులు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ ఎల్బీడబ్ల్యూ అప్పీల్‌పై టీమ్ రివ్యూ తీసుకోవాలా వద్దా అనే సందిగ్ధ సమయంలో పంత్, బుమ్రాల మధ్య సంభాషణలో ఈ పదం వినిపించింది. చివరకు రివ్యూ తీసుకోకపోవడం సరైన నిర్ణయమనే విషయం రీప్లేలో వెల్లడైంది. బంతి స్టంప్స్ పైనే వెళ్లిపోయేదని తర్వాత స్పష్టమైంది. అయితే ఈ విషయంపై ఎలాంటి వివాదం వద్దని దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కోచ్ అష్వెల్ ప్రిన్స్ స్పష్టం చేశాడు. "ఇది మొదటిసారి నా దృష్టికి వచ్చింది. మేమెవరూ దీనిపై ఎలాంటి చర్చ చేయము. మైదానంలో ఏం జరిగిందన్న దాంతో పెద్ద సమస్యేమీ లేదు" అని ఆయన మ్యాచ్ ముగిసిన తర్వాత తెలిపాడు. కాల్ఫ్ స్టెయిన్ నుంచి కోలుకుని మళ్లీ టెస్ట్ జట్టుకు నాయకత్వం వహించేందుకు వచ్చిన బవుమా ఈ మ్యాచ్‌లో పెద్దగా రాణించలేదు. కుల్దీప్ యాదవ్ వేసిన బంతికి లెగ్ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 11 బంతుల్లో 3 పరుగులకే ఔటయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే బుమ్రా తొలి రోజునే అద్భుత ప్రదర్శన చేసి 5/27తో దక్షిణాఫ్రికాను 159 పరుగులకే కట్టడి చేశాడు.

# ఏ ఫ్రాంచైజీ ఎవరిని విడుదల చేసిందంటే..




ఐపీఎల్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ఐపీఎల్ మినీ వేలానికి ముందు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్, రిలీజ్డ్ లిస్ట్‌ను ప్రకటించాయి. ఇందులో భాగంగా అన్ని ఫ్రాంచైజీలు జాబితాను విడుదల చేశాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఏకంగా 8 మంది ఆటగాళ్లను విడుదల చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఆండ్రీ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్ లాంటి స్టార్ ప్లేయర్లను సైతం రిలీజ్ చేసింది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు అన్ని ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్, రిలీజ్ లిస్ట్‌ను ప్రకటించాయి. వచ్చే నెల మూడో వారంలో ఐపీఎల్ వేలం జరగనుంది. ఇందులో భాగంగా డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ సహా.. మొత్తం పది ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్ల జాబితాను ప్రకటించాయి. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ అనూహ్యంగా తమ జట్టు స్టార్ ప్లేయర్లు ఆండ్రీ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను విడుదల చేసింది.

సన్ రైజర్స్ హైదరాబాద్ :-
అభినవ్ మనోహర్, అథర్వ ట్రేడ్, సచిన్ బేబీ, వియాన్ ముల్డర్, సిమర్‌జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు :-
లియామ్ లివింగ్ స్టోన్, స్వస్తిక్ చీకారా, మయాంక్ అగర్వాల్, టిమ్ సిఫర్ట్, మనోజ్ భాడ్గే, లుంగి ఎంగిడి, ముజారబానీ, మోహిత్ రాథీ.

చెన్నై సూపర్ కింగ్స్ :-
మతీశ పథిరాన, రాహుల్ త్రిపాఠి, వన్ష్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేశ్ నగార్‌కోటి.

ముంబై ఇండియన్స్ :-
సత్యనారాయణ రాజు, రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, బెవాన్ జాకబ్స్, ముజీబుర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేశ్ పుతుర్.

ఢిల్లీ క్యాపిటల్స్ :-
ఫాఫ్ డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్, మన్వంత్ కుమార్, దర్శన్ నల్కండే, సెథిఖుల్లా అటల్, మోహిత్ శర్మ.

పంజాబ్ కింగ్స్ :-
గ్లెన్ మ్యాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, కుల్‌దీప్ సేన్, ప్రవీణ్ దూబె.

గుజరాత్ టైటాన్స్: మహిపాల్ లామ్రోర్, కరీమ్ జనత్, డాసున్ శనక, గెరాల్డ్ కొయెట్జీ, కుల్వంత్ కుజ్రోలియా

లక్నో సూపర్ జెయింట్స్ :-
ఆర్యన్ జుయల్, డేవిడ్ మిల్లర్, యువరాజ్ చౌదరి, రాజ్యవర్ధన్ హంగర్గేకర్, ఆకాశ్ దీప్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్.

రాజస్థాన్ రాయల్స్ :-
ఫజల్ హక్ ఫారూఖీ, వానిందు హసరంగ, మహీశ్ తీక్షణ, ఆకాశ్ మధ్వాల్, కుమార్ కార్తికేయ, కునాల్ రాథోడ్, అశోక్ శర్మ.

కోల్‌కతా నైట్ రైడర్స్ :-
ఆండ్రీ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్, క్వింటన్ డికాక్, ఆన్రిచ్ నోకియా, చేతన్ సకారియా, మొయిన్ అలీ, స్పెన్సన్ జాన్సన్, లువినిత్ సిసోడియా, రహ్మానుల్లా గుర్బాజ్.

# స్ స్ ఎం బి 29 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్...



రాజవౌళి%-%మహేశ్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్యాన్ ఇండియా యాక్షన్%-%అడ్వెంచర్ మూవీ (చగ్లోబ్ ట్రోటర్)కు సంబంధించిన భారీ ఈవెంట్ ఈ రోజు సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనుంది. ఈ కార్యక్రమంలో సినిమా టైటిల్, మహేశ్‌బాబు లుక్, అలాగే అడ్వెంచర్ ప్రపంచాన్ని చూపించే ప్రత్యేక విజువల్స్‌ను 100 అడుగుల స్క్రీన్‌పై విడుదల చేయనున్నారు. ఇప్పటికే కుంభ పాత్రలో పృథ్వీరాజ్, మందాకినిగా ప్రియాంకా చోప్రాను పరిచయం చేశారు. తాజాగా వచ్చిన 'సంచారి' పాట సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. పాస్‌పోర్ట్‌లా రూపొందించిన ఈవెంట్ పాస్‌లు వైరల్ అవుతుండగా, ఈ కార్యక్రమాన్ని జియో హాట్‌స్టార్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు %-% దర్శక ధీరుడు రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న భారీ అడ్వెంచర్ యాక్షన్ మూవీ (చగ్లోబ్ ట్రోటర్ %-% వర్కింగ్ టైటిల్)పై అభిమానుల్లో నెలకొన్న హైప్ మరింత పెరగబోతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో శుక్రవారం సాయంత్రం జరగనున్న ఈ గ్రాండ్ ఈవెంట్ కోసం యూనిట్ ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను రాజమౌళి స్వ-యంగా సోషల్ మీడియాలో వెల్లడించడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సినిమా టైటిల్‌ను ప్రకటించడమే కాదు%ొ% మహేశ్‌బాబు పాత్ర, గెటప్, మూవీ ప్రపంచ నిర్మాణాన్ని చూపించే ప్రత్యేక విజువల్స్‌ను కూడా ఆవిష్కరించనున్నారు. 100 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేసిన మెగా స్క్రీన్‌పై ఈ కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుంచనుండటం ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ప్రదర్శన ముగిసిన వెంటనే ఈ స్పెషల్ వీడియో ఆన్‌లైన్‌లో కూడా రిలీజ్ కానుంది. ఇప్పటికే పృథ్వీరాజ్, ప్రియాంక చోప్రా పాత్రలను పరిచయం చేస్తూ పోస్టర్లు రిలీజ్ చేయగా వాటికి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. దీంతో పాటు శ్రుతిహాసన్ పాడిన 'సంచారి' సోషల్‌మీడియాలో దూసుకుపోతోంది. రాజమౌళి స్టైల్‌లో రూపొందించిన ఈ సాంగ్ సినిమాకు అద్భుతమైన స్కేల్ ఉందనే సంకేతాలు ఇస్తోంది. మరోవైపు ఈవెంట్‌కు రూపొందించిన ప్రత్యేక పాస్‌లు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. పాస్‌పోర్ట్ డిజైన్‌లో రూపొందించిన ఈ పాస్‌ల్లో ప్రవేశద్వారాలు, మార్గనిర్దేశాలు, సెక్యూరిటీ రూల్స్ అన్నీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అభిమానులు ఎలాంటి తొందరపడకుండా, ఒకరికొకరు సహకరిస్తూ కార్యక్రమం సజావుగా సాగడానికి సాయం చేయాలని రాజమౌళి, మహేశ్‌బాబు ప్రత్యేక వీడియోల ద్వారా విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉండడంతో నిర్వాహకులు ప్రత్యేక ప్లానింగ్ చేశారు. ఈ భారీ ఈవెంట్‌ను దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులు జియో హాట్‌స్టార్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు. మహేశ్‌బాబు కెరీర్‌లోనే కాకుండా ఇండియన్ సినిమాల్లో కూడా మైలురాయిగా నిలిచే ఈ గ్లోబల్ అడ్వెంచర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన తొలి అప్‌డేట్ ఇవాళ బయటకు రానుండటంతో సినీ ప్రపంచం మొత్తం ఈ ఈవెంట్‌పై కన్నేసింది. ఈ కార్యక్రమాన్ని ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షక లోకం ఎదురుచూస్తోంది. హాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఎంతో మంది ఫిల్మ్ మేకర్స్ ఈ ఈవెంట్‌కి హాజరుకానుండటంతో సినీ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. స్ట్రీమింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా అని అందరూ టీవీలకు అతుక్కుపోయారు.

# ఏ నిన్ను ఎత్తలేనా రా..



సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు కాబోతుంది. తాజాగా ఈ సినిమాలోని అఖండ తాండవం అనే పాటని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పాటకి ఆడియన్స్ నుంచి భారీ రెస్పాన్స్ వస్తుంది. అయితే ముంబైలో జరిగిన ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌కి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో బాలయ్య.. తమన్‌ని స్టేజ్ మీద ఆటపట్టించారు. నందమూరి తమన్ ఇలా రా.. అంటూ బాలయ్య మాట్లాడిన వీడియో మీరూ చూసేయండి. బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబో గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వీరిద్దరూ కలిసి చేసిన మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. సింహా, లెజండ్, అఖండతో హ్యాట్రిక్ హిట్స్ కొట్టిన బాలయ్య-బోయపాటి త్వరలోనే అఖండ-2తో ఆడియన్స్ ముందుకు రాబోతున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రంలో ఆది పినిశెట్టి విలన్‌గా నటిస్తున్నారు. సంయుక్తా ఇందులో హీరోయిన్‌గా నటించింది. డిసెంబరు 5న విడుదల కానున్న ఈ సినిమా టైటిల్ సాంగ్ లాంఛ్ ఈవెంట్ ముంబైలో నిన్న జరిగింది. ఈ ఈవెంట్‌లో బాలయ్య తన హిందీ స్పీచ్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. అలానే ముంబై మీడియాకి తమన్‌ని మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకుండా నందమూరి తమన్ అంటూ పరిచయం చేసి అందరినీ నవ్వించారు. ఇతను నందమూరి తమన్.. నందమూరి మా ఇంటి పేరు.. ఇతనికి ఆ పేరు నేను ఇచ్చేశా.. తమన్‌ని నేను దత్తత తీసుకున్నాను.. ఎలా తీసుకున్నానంటే అంటూ ఒకసారి ఎత్తుకొని చూపిస్తా ఉ ఒడండి.. అంటూ తమన్‌ని పైకి ఎత్తబోయారు బాలయ్య. అయ్యో వద్దు సార్.. అని తమన్ కంగారుపడ్డాడు. దీంతో ఏ నేను ఎత్తలేనా.. ఎత్తి చూపిస్తా.. అంటూ బాలయ్య అనగానే మీరు నా లైఫ్‌నే పైకి తెచ్చారు.. నన్ను ఎత్తలేరా.. అంటూ తమన్ సరదాగా అన్నాడు. ఇక ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. "బోయపాటితో నేను నాలుగు సినిమాలు చేశా. మా ఇద్దరిది ఎప్పుడూ హిట్ కాంబో. అఖండ సినిమా ఒక్కటే రూ.250 కోట్లు వసూలు చేసింది. నా సినిమాలన్నీ వరుసగా విజయం సాధిస్తున్నాయి. దీనికి ఆ భగవంతుడే కారణమని నేను అనుకుంటున్నాను. తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతం అందిస్తున్నాడు. నా ఐదు సినిమాలకు వరుసగా తమన్ సంగీతం ఇచ్చాడు. " అంటూ బాలయ్య చెప్పారు. ఈ ఈవెంట్‌లో బోయపాటి మాట్లాడుతూ బాలయ్యపై ప్రశంసలు కురిపించారు. అఖండ 2 కేవలం సినిమా కాదు. ఇది భారతదేశానికి ఆత్మతో సమానం. ఇది మన ధర్మం. కుటుంబం మొత్తం కలిసి ఈ సినిమా చూడొచ్చు. బాలయ్యతో నా జర్నీ నాలుగు చిత్రాలుగా సాగుతోంది. చాలా చలి వాతావరణంలో మేం ఈ షూటింగ్ చేశాం. ఉదయం 7న నుంచి రాత్రి 9 వరకూ కంటిన్యూగా షూటింగ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వాతావరణంలో మేమంతా స్వెట్టర్‌లు వేసుకుని తిరుగుతుంటే బాలయ్య మాత్రం మాములుగా పంచె కట్టుకుని ఉన్నారంతే. అది ఆయన నిబద్ధతకు నిదర్శనం. మా వెనక ఆ శివుడే ఉండి దీన్ని పూర్తి చేయించాడు అంటూ బో-యపాటి అన్నారు.

# అడవిలో అనసూయ..



## కెన్యా వెకేషన్ ఫొటోలు వైరల్

యాంకర్ అనసూయ భరద్వాజ్‌కి ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. జబర్దస్త్ షోకి యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ ప్రస్తుతం సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తూ బిజీ అయిపోయింది. రంగస్థలం, పుష్ప, పుష్ప 2, విమానం.. ఇలా ఎన్నో సినిమాల్లో అనసూ-య చేసిన రోల్స్‌కి మంచి పేరు వచ్చింది. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వీలు దొరికినప్పుడు టీవీ షోలలో కూడా మెరుస్తుంది. కిర్రాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్ రెండు సీజన్లకి అనసూయ జడ్జీగా ఉంది. అలానే పలు ఫెస్టివల్ ఈవెంట్స్‌లో కూడా కనిపిస్తుంది. అనసూయ ప్రస్తుతం తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తుంది. కెన్యాలో ఉన్న మసై మరా నేషనల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో జంతువల్ని చూస్తూ సఫారీ రైడ్‌కి వెళ్లింది అనసూయ. అక్కడ తీసుకున్న ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆమె కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఈ టూర్ వెళ్లినట్లు తెలుస్తుంది. అనసూయ అక్కడ నేచర్‌ని చూస్తూ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి.

# చెర్రీ-తారక్‌లని లైన్లో పెట్టిన కోలీవుడ్ డైరెక్టర్!



'ఆర్‌ఆర్‌ఆర్'లో జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ కాంబినేషన్ తెరపై సృష్టించిన మా-యాజాలం ఇంకా మరిచిపోలేదు. ఇప్పుడు అదే జోడీని మరోసారి తెరపైకి తెచ్చేందుకు దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ ప్రయత్నిస్తున్నాడనే వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'జైలర్ 2'లో బిజీగా ఉన్న నెల్సన్, త్వరలో తారక్%-%చెర్రీ కాంబోలో ఓ మాస్ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నాడట. ఇద్దరు హీరోలు కూడా కథ విన్న తర్వాత పాజిటివ్‌గా స్పందించారని సమాచారం. ఈ వార్త నిజమైతే 'ట్రిపుల్ ఆర్' తరహా సంచలనానికి రంగం సిద్ధమవుతుందనడంలో సందేహం లేదు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్ , ఎన్టీఆర్ మల్టీస్టారర్‌లో వచ్చిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. ఈ సినిమా వచ్చి మూడేళ్లవుతున్నా చరణ్-తారక్ జోడీ జోడీ తెరపై సృష్టించిన మ్యాజిక్ ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో మార్మోగుతూనే ఉంది. రాజమౌళి సృష్టించిన ఆ విజువల్ వండర్‌లో ఇద్దరు హీరోల నటన, స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ కనెక్ట్ అన్నీ కలిపి ఇండియన్ సినిమా రేంజ్‌ని పెంచేశాయి. చెర్రీ చేసిన రామరాజు పాత్ర, తారక్ చేసిన భీమ్ పాత్రల మధ్య ఉన్న స్నేహం, ఘర్షణ, త్యాగం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసాయి. ముఖ్యంగా "నాటు నాటు" పాటతో తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకోవడం చరిత్ర సృష్టించింది. ఇలాంటి అద్భుతమైన కాంబినేషన్ మళ్లీ స్క్రీన్‌పై కనిపిస్తే ఎలా ఉంటుందో అనేది అభిమానుల్లో చర్చగా మారింది. ఆ ఊహకు మరింత బలం చేకూరుస్తూ తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ ఈ ఇద్దరు స్టార్ హీరోలతో ఓ భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నాడని టాలీవుడ్‌లో హాట్ టాపిక్ నడుస్తోంది. 'జైలర్'తో రజనీకాంత్ అభిమానులను అలరించిన నెల్సన్, ఇప్పుడు దాని సీక్వెల్ 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నాడు. రజనీకాంత్‌తో పాటు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్ వంటి సౌత్ లెజెండ్స్‌తో ఆ సినిమాలో చేసిన మల్టీస్టార్ మ్యాజిక్ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. తాజాగా నెల్సన్ రజనీకాంత్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వచ్చాయి. అదే సమయంలో తారక్, చెర్రీ కాంబోను కూడా తన లిస్టులో పెట్టుకున్నాడని తమిళ సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నెల్సన్ ఇటీవల ఈ ఇద్దరు స్టార్ హీరోలకు ఓ మాస్-యాక్షన్ ఎంటర్టైనర్ కాన్సెప్ట్ వివరించాడట. ఇద్దరూ ఆ ఆలోచనను ఆసక్తిగా విని పాజిటివ్‌గా స్పందించారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

# 'ది ప్యారడైజ్' వాయిదా...?




ఇటీవల 'హిట్ 3'తో హిట్టు కొట్టిన నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై కన్ఫ్యూజన్ నెలకొంది. ఈ సినిమాకు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. 'దసరా' వంటి మాస్ సక్సెస్ తరువాత నాని చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. మొదటగా 2025 మార్చి 26న విడుదల చేయాలని భావించినప్పటికీ, ఇప్పుడు ఆ ప్లాన్ మారే అవకాశాలు కనిపిస్తున్నాయి . టాలీవుడ్ నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్టైనర్ ' ది ప్యారడైజ్ ' విడుదల తేదీపై మరోసారి కన్ఫ్యూజన్ నెలకొంది. ఈ సినిమాకు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. 'దసరా' వంటి మాస్ సక్సెస్ తరువాత నాని చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి ఈ చిత్రాన్ని 2026, మార్చి 26న విడుదల చేస్తామని మేకర్స్ పూజా కార్యక్రమాల రోజునే ప్రకటించారు. అయితే సోషల్ మీడియాలో వినిపిస్తున్న వార్తల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 26న 'ది ప్యారడైజ్' రిలీజ్ ఉండకపోవచ్చని అంటున్నారు. ఎందుకంటే మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది' చిత్రం రిలీజ్ కాబోతుంది. గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన రామ్‌చరణ్ సినిమా రిలీజ్ అంటే ప్రేక్షకుల ఇంట్రస్ట్ మొత్తం దానిమీదే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే 'ది ప్యారడైజ్' చిత్రాన్ని కాస్త వెనక్కి జరిపితే బెటరేమో అని మేకర్స్ అనుకుంటున్నారట. ఇటీవల రామ్‌చరణ్ వరుస ఫ్లాపుల్లో ఉండటంతో 'పెద్ది'పై భారీ అంచనాలున్నాయి. మరోవైపు 'ది ప్యారడైజ్' కూడా నాని కెరీర్లోనే హయ్యెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఈ నేపథ్యంలోనే రెండు భారీ బడ్జెట్ చిత్రాలు ఒకరోజు తేడాలో రిలీజైతే బాక్సాఫీస్ వద్ద క్లాష్ వచ్చి కలెక్షన్లపై ప్రభావం పడొచ్చని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో 'ది ప్యారడైజ్'ని కొన్ని వారాలు వెనక్కి జరపడం నిర్మాతలకు లాభదాయకమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నాని - శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ఈ మూవీ ప్యూర్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోంది. నాని కెరీర్‌లో ఇప్పటి వరకు లేని కొత్త లుక్‌లో కనిపించబోతున్నాడు. రూరల్ సెట్టింగ్, ఎమోషనల్ స్టోరీలైన్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణలు. షూటింగ్ దాదాపు పూర్తికాగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ మూవీలో డైలాగ్ కింగ్ మోహన్‌బాబు విలన్‌గా నటిస్తున్నారు. ఇటీవల ఆ పాత్రకి సంబంధించి పోస్టర్లు రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అన్నీ అనుకున్నట్లుగా పూర్తిచేసి ఈ చిత్రాన్ని మార్చి 26న రిలీజ్ చేయాలని మేకర్స్ పట్టుదలగా ఉండగా డిస్ట్రిబ్యూటర్ల నుంచి కూడా వ్యతిరేకత కనిపిస్తోందట.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com